
1st Year
Happy Work Anniversary

షణ్ముఖ
RNI : APTEL / 2023 / 89152
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు  తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 1  సంచిక : 333  ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్  శుక్రవారం 28 ఫిబ్రవరి 2025  పేజీలు 8  : వెల 5/-  ఒంగోలు
VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-



## తెలంగాణ రైజింగ్‌ను
# ఎవరూ ఆపలేరు

- "తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల జీడీపీ రాష్ట్రంగా మారుస్తాం
- తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం ఏడాదిలోనే దేశవిదేశాల నుంచి అత్యధిక పెట్టుబడులు వచ్చాయి
- రెండుసార్లు దావోస్ పర్యటనల్లో రూ.41,000 కోట్లు, రూ.1.78 లక్షల కోట్ల ఎంవోయూలపై సంతకాలు చేసుకున్న తరువాత ఇప్పుడు అది సాధ్యం
- గ్లోబల్ కంపెనీగా హెచ్‌సీఎల్ టెక్ దేశానికి గర్వకారణం

హైదరాబాద్

దేశంలోనే తెలంగాణ, హైదరాబాద్ నగరం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం ఏడాదిలోనే దేశవిదేశాల నుంచి అత్యధిక పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. ఉద్యోగ కల్పనలో నంబర్‌వన్‌గా నిలిచామని చెప్పారు. ఈ విషయాన్ని గర్వంగా చెబుతున్నానన్నారు. హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో హెచ్‌సీఎల్ టెక్ కొత్త క్యాంపస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. "తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల జీడీపీ రాష్ట్రంగా మారుస్తానని నేను చెప్పినప్పుడు అది సాధ్యం కాదని కొందరన్నారు. రెండుసార్లు దావోస్ పర్యటనల్లో రూ.41,000 కోట్లు, రూ.1.78 లక్షల కోట్ల ఎంవోయూలపై సంతకాలు చేసుకున్న తరువాత ఇప్పుడు అది సాధ్యమని నమ్ముతున్నారు. తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరు. మా పోటీ ముంబయి, ఢిల్లీ, బెంగళూరు, చెన్నైతో కాదని నేను - మిగతా3లో

## ప్రాజెక్టుల వివాదాలను
# పరిష్కరించాలి

ఎమ్మార్ ప్రతినిధులతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ.. కీలక అంశాలపై చర్చ

వివిధ దర్యాప్తు ఏజెన్సీల కేసులు, ఛార్జ్ షీట్లు, న్యాయపరమైన అంశాలతో ముడిపడి ఉన్నందున ఎమ్మార్ ఒప్పందాల డాక్యుమెంట్లు, కోర్టు కేసుల వివరాలతో పాటు కేంద్ర ప్రభుత్వ సూచనలన్నీ క్షుణ్ణంగా పరిశీలించాలి




## మైతీలు వెనక్కి
# తగ్గారా ?

- మణిపూర్ గవర్నర్‌కు ఆయుధాలు అప్పగింత !
- మణిపూర్‌లో కొన్నాళ్లుగా రెండు తెగల మధ్య ఘర్షణ చోటుచేసుకుంటున్న విషయం తెలిసిందే
- రాష్ట్రంలోని ఆరు జిల్లాల్లో 104 తుపాకులను, మందుగుండు సామాగ్రిని ప్రభుత్వానికి సరెండర్ చేసినట్లు తెలుస్తోంది.
- గవర్నర్ భల్లాకు అరంబై తెంగోల్ ఓ మెమోరండంను సమర్పించింది
- మెజారిటీ మైతీ వర్గానికి ఎస్టీ స్టాటస్ ఇవ్వాలని ఆ లేఖలో డిమాండ్




## పిల్లులకీ బర్డ్ ఫ్లూ..
## నెక్ట్స్ మనుషులకేనా?

- పిల్లులలో ఏవియన్ ఇన్‌ఫ్లుఎంజా వైరస్ తొలి కేసు
- తాజాగా పిల్లికి బర్డ్ ఫ్లూ సోకిన కేసు మధ్యప్రదేశ్‌లోని చింద్వారా జిల్లాలో వెలుగు చూసింది
- పిల్లులకు సోకిన ఈ వైరస్.. మనుషులకు కూడా సోకుతుందేమోనని ఆందోళనలు

## ఈ ప్రమాదం..
# గత ప్రభుత్వ వైఫల్యమే



- రెండు రోజుల్లో సహాయక చర్యలు పూర్తి
- నాకు హెలికాప్టర్లో తిరగాలి అన్న షోకు లేదు
- గత ప్రభుత్వం నీటి తొలగింపు పనులు చేపట్టి ఉంటే ప్రమాదం జరగకపోయేదన్న మంత్రి
- హరీశ్ రావు రాజకీయం చేయాలని చూస్తున్నారని ఆరోపణ
- మేము ప్రజాస్వామ్యతంగా జరిగిన ప్రమాదంపై అందరూ చూసేందుకు అనుమతి ఇస్తున్నాం.
- రెండు నెలల్లో తిరిగి సొరంగం తవ్వకాల పనులు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.

మహబూబ్ నగర్:

మరో రెండు మూడు రోజుల్లో ఎస్ఎల్బీసీ సహాయక చర్యలు పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. అదే సమయంలో ఎస్ఎల్బీసీ టన్నెల్ పనులను రెండు, మూడు నెలల్లో పునః ప్రారంభిస్తామన్నారు మంత్రి.' పదేళ్ల పాటు అధికారులంలో ఉన్న బీఆర్ఎస్.. ఈరోజు ఎస్ఎల్బీసీ టన్నెల్ అనుమతుల గురించి మాట్లాడుతోంది. హరీష్ రావు మాటలు పూర్తి అబద్ధాలు.. గోబెల్స్ ప్రచారం చేస్తున్నారు. ఎస్ఎల్బీసీ ద్వారా 30 టీఎంసీల గ్రావిటీ ద్వారా వస్తుంటే బీఆర్ఎస్ వాళ్లు పనులు వదిలిపెట్టి వెళ్లారు. వారు సరైన పని చేసి ఉంటే తెలంగాణలో 30 టీఎంసీల నీళ్లు వచ్చి, మూడు నాలుగు లక్షల ఎకరాల నల్గొండ భూములు సాగులోకి వచ్చేవి. మేము ప్రజాస్వామ్యతంగా జరిగిన ప్రమాదంపై అందరూ - మిగతా3లో



## రేవంత్.. మెట్రో అడ్డుకున్నట్టు
# నిరూపించే దమ్ముందా?


- బ్లాక్‌మెయిల్ రాజకీయాలు మానుకో..
- రేవంత్‌కు కిషన్‌రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్
- కేంద్ర ప్రభుత్వాన్ని అడిగి ఎన్నికల హామీలు ఇచ్చారా?
- రేవంత్ రెడ్డి గాలి మాటలను ప్రజలు అర్థం చేసుకున్నారు
- చేతకాని, దమ్ములేని సీఎం చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారు
- ఇలాంటి సీఎం ఉండటం తెలంగాణ ప్రజల దురదృష్టకరం

ఢిల్లీ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ రాజకీయాలు మానుకోవాలి. నిజంగా రేవంత్‌కు ధైర్యం ఉంటే తాను మెట్రోను అడ్డుకున్నా అనే విషయం నిరూపించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి అసలు మెట్రోపై ప్లానింగ్ ఉందా? అని ప్రశ్నించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డా లేక తానా అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వాన్ని అడిగి ఎన్నికల హామీలు ఇచ్చారా అని నిలదీశారు. తెలంగాణకు సంబంధించిన అన్ని ప్రాజెక్టుల విషయంలో తాను రాష్ట్ర ముఖ్యమంత్రులతో మాట్లాడుతూ నిధులు తీసుకువస్తున్నానని చెప్పారు. గురువారం ఢిల్లీ వేదికగా మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. రేవంత్ రెడ్డి గాలి - మిగతా3లో

## ఏర్పాట్ల విషయంలో లోపాలుంటే క్షమించాలి

- ముగిసిన మహా కుంభమేళా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ట్వీట్
- పూజల్లో లోపం ఉంటే క్షమించాలని గంగామాతను ప్రార్థించిన మోదీ
- భారతీయుల ఐక్యతకు కుంభమేళా నిదర్శనంగా నిలిచిందన్న ప్రధాని
- యూపీ ప్రభుత్వం, ప్రజలు ఆధ్యాత్మిక వేడుకను విజయవంతం చేశారు








## పాకిస్థాన్‌కు
# అంత సీన్ లేదు

- ఐరాసా భేటీలో తేల్చిచెప్పిన భారత్
- కశ్మీర్‌లో ప్రజాస్వామ్యం అణచివేతకు గురవుతోందని పాక్ ప్రతినిధి వ్యాఖ్య
- ప్రజాస్వామ్యం విషయంలో ఇతరులకు చెప్పే స్థాయి పాక్ కు లేదన్న భారత రాయబారి
- ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తూ ఉపన్యాసాలు ఇస్తోందని పాక్‌పై ఫైర్

## ఆరు రోజులైనా ఇప్పటికీ
# రాలేదు రేవంత్ రెడ్డి

- ఎందుకింత బాధ్యతారాహిత్యం..? : హరీశ్‌రావు
- ఎన్నికల ప్రచారం ముఖ్యమా? ఎనిమిది మంది ప్రాణాలు కాపాడటం ముఖ్యమా?
- బృందాల మధ్య సమన్వయం సాధించడంలో ప్రభుత్వం విలఫమైంది
- టన్నెల్‌లోకి వెళ్లేందుకు మాకు అనుమతి ఇవ్వలేదు.



నాగర్‌కర్నూల్

ఎస్ఎల్‌బీసీ ప్రమాద ఘటన జరిగి ఆరు రోజులైనా సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికీ రాలేదు.. ఎందుకింత బాధ్యతారాహిత్యం..? అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఎన్నికల ప్రచారం ముఖ్యమా? ఎనిమిది మంది ప్రాణాలు కాపాడటం ముఖ్యమా? అని రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు నిలదీశారు. బృందాల మధ్య సమన్వయం సాధించడంలో ప్రభుత్వం విలఫమైంది. టన్నెల్‌లోకి వెళ్లేందుకు మాకు అనుమతి - మిగతా3లో

# మేడిపల్లి మండల కేంద్రంలో
# ఓటు హక్కు వినియోగించుకున్న పట్టభద్రులు






**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి ఫిబ్రవరి 27:** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి సారి ఓటు హక్కు వినియోగించుకున్న పట్టభద్రులు వారు సంతోషం వెలిబుచ్చారు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పాల్గొన్న పట్టభద్రులు టీచర్స్ మేడిపల్లి భీమారం మండలాల్లో ప్రశాంతంగా జరిగిన ఎమ్మెల్సీ పోలింగ్ పోటా పోటీగా క్యాంపు కార్యాలయాలు నిర్వహించిన కాంగ్రెస్ బీజేపీ నేతలు ప్రసన్న హరి కృష్ణ స్థానిక ఎన్నికలను తలపించేలా మేము గెలుస్తాం మేమే గెలుస్తామని అంటున్న పార్టీలు బ్యాలెట్ బాక్సులు ఎవరిని వరిస్తాయో వేచి చూడాలి టీచర్స్ ప్రసన్న హరికృష్ణ వైపే అంటున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి

# పిల్లులకీ బర్డ్ ఫ్లూ..
# నెక్ట్స్ మనుషులకేనా?

**భోపాల్ :** ఇప్పటికే యావత్ భారతదేశాన్ని బర్డ్ ఫ్లూ మహమ్మారి భయపెడుతుండగా.. ఇప్పుడు మరో అప్‌డేట్ వచ్చింది. ఈ వైరస్ కేవలం కోళ్లలోనే కాదు.. పిల్లులకూ వ్యాప్తిస్తోందని వైద్యులు నిర్ధారించారు. తాజాగా పిల్లికి బర్డ్ ఫ్లూ సోకిన కేసు మధ్యప్రదేశ్‌లోని చింద్వారా జిల్లాలో వెలుగు చూసింది. పిల్లులలో ఏవియన్ ఇన్ఫ్లుఎంజా వైరస్ తొలి కేసు అని నిపుణులు చెబుతున్నారు. పిల్లులకు సోకిన ఈ వైరస్.. మనుషులకు కూడా సోకుతుందేమోనని ఆందోళనలు పెరుగుతున్నాయి.

'%ఎ5చీ%1 క్లాసికల్‌గా ఏవియన్ వైరస్. కానీ కొన్ని ఉత్పరివర్తనలు ఇతర జంతువులు, పక్షుల్లో వ్యాప్తిం చెందడానికి అవకాశాన్ని కల్పిస్తాయి. కోవిడ్-19 మాదిరిగానే.. ఇది కూడా తన ఆకృతి మార్చుకునే అవకాశం ఉన్నందున ఆందోళనలు రేకెత్తిస్తున్నాయి.' అని పలువురు నిపుణులు చెబుతున్నారు. అయితే, %ICAR-NIHSAD%, కేంద్ర ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ శాస్త్రవేత్తలు.. ఈ జనవరిలో నాగ్‌పూర్ సరిహద్దులో ఉన్న చింద్వారాలో పిల్లులకు బర్డ్ ఫ్లూ సోకిన కేసులను గుర్తించారు. గత సంవత్సరం డిసెంబర్‌లో కూడా కొన్ని పిల్లులు బర్డ్ ఫ్లూ తో మరిణించినట్లు చెబుతున్నారు. శాస్త్రీయ బృందం ఈ వైరస్ 2.3.2.1%ఋ% వంశానికి చెందినదిగా గుర్తించింది. ఇది భారతదేశం అంతటా పౌల్ట్రీలో వ్యాప్తికి కారణమైన %ఎ5చీ%1 కి చెందినదని పేర్కొన్నారు. ఈ వైరస్ సోకిన పిల్లులన్నింటిలో అధిక జ్వరం, ఆకలి లేకపోవడం, నీరసం వంటి లక్షణాలు కనిపించాయని, నమూనా సేకరించిన ఒకటి నుండి మూడు రోజుల్లోపు అవి చనిపోతాయని నిపుణుల అధ్యయనంలో పేర్కొన్నారు. పిల్లులలో కనిపించే వైరస్‌లో 27 ఉత్పరివర్తనలు గుర్తించారు. మానవులతో సహా పెంపుడు




జంతువులు, అడవి పక్షులు, క్షీరదాలపై నిఘా అవసరమని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ వైరస్ పక్షులతో పాటు.. జంతువుల్లోనూ విస్తరించడంతో జాగ్రత్త వహరించాల్సిన అవసరం ఉందన్నారు.

వైద్య నిపుణులు ఏమంటున్నారంటే..

'మానవులకు ఈ వైరస్ సోకడం చాలా అరుదు అయినప్పటికీ.. వైరస్ మనుషులకు, మనుషుకు మధ్య వ్యాప్తి చెందేందుకు అనువుగా ఉంటుందనే విషయాన్ని గుర్తించాలి. ప్రస్తుతానికి మనుషులకు ఈ వైరస్ వ్యాప్తి చెందనప్పటికీ.. వైరస్‌లో కొనసాగుతున్న మార్పుల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం కనిపిస్తోంది.' అని వైరాలజిస్ట్‌లు చెబుతున్నారు. H5N1 మనుషులకు కొత్త. దానిని ఎదుర్కొనే రోగనిరోధక శక్తి మనుషులకు లేదు. ప్రస్తుతం పక్షుల నుంచి పక్షులకు వ్యాప్తి చెందుతున్న ఈ వైరస్.. మనుషుల నుంచి మనుషులకు వ్యాప్తి చెందేలా పరిణామం చెందితే.. పరిస్థితి ఆందోళనకరంగా ఉంటుంది' అన్నారు.

# ఏర్పాట్ల విషయంలో లోపాలుంటే క్షమించాలి



**న్యూఢిల్లీ:** మహా కుంభమేళా సందర్భంగా పూజల్లో ఏదైనా లోపం ఉంటే గంగా, యమునా, సరస్వతి మాతలు క్షమించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రార్థించారు. అలాగే, ఏర్పాట్ల విషయంలో లోపాలున్నా, భక్తులెవరైనా అసౌకర్యానికి గురైనా మన్నించాలని కోరారు. మహా శివరాత్రి పండుగ రోజున కుంభమేళా ముగిసింది. 45 రోజుల పాటు జరిగిన ఈ ప్రపంచ అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుకలో 66 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. కుంభమేళా ముగిసిన నేపథ్యంలో నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా స్పందించారు. భారతీయుల ఐక్యతకు ఈ కుంభమేళా నిదర్శనంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాలతో పాటు విదేశాల నుండి కూడా భక్తులు తరలి వచ్చి పుణ్యస్నానాలు ఆచరించారని తెలిపారు. ఇంతటి పెద్ద కార్యక్రమాన్ని ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా ముగించడం సులువైన విషయం కాదని ఆయన అన్నారు. అన్ని సవాళ్లను అధిగమించి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిందని ప్రశంసించారు. ఈ ప్రపంచ అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి, ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధన్యవాదాలు తెలిపారు. 'మహా కుంభమేళా పరిపూర్ణమయ్యింది. ఏకత్వాన్ని చాటే ఈ మహాయజ్ఞం సుసంపన్నమయ్యింది. 45 రోజుల పాటు సాగిన ఈ కుంభమేళా 140 కోట్ల దేశ ప్రజల ఆధ్యాత్మిక చింతనకు ఆలంబనగా నిలిచింది. ఇంతటి భారీ కార్యక్రమంలో తాము భక్తులకు సేవలు అందించడంలో విఫలమైతే క్షమాపణలు' అని ప్రధాని మోదీ మహాకుంభ్ ముగిసిన సందర్భంగా తన బ్లాగ్‌లో రాశారు.

**ఐక్యతకు ప్రతీక**

మహాకుంభ్‌కు సంబంధించి మోదీ ఈ బ్లాగ్‌లో పలు విషయాలు ప్రస్తావించారు. 2024, జనవరి 22న తాను అయోధ్యలోని రామాలయం ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో దేవుని భక్తితో కూడిన దేశభక్తి గురించి మాట్లాడానని బ్లాగ్ మొదట్లో ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మహా కుంభమేళాకు దేవుళ్లు, దేవతలు తరలివచ్చారు. సాధువులు, మహాత్ములు, పిల్లలు, వృద్ధులు, మహిళలు, పురుషులా ఇలా అందరూ కలసివచ్చారు. కుంభమేళా నేపథ్యంలో దేశంలోని చైతన్యశక్తిని మనమంతా చూశాం. ఈ మహా కుంభమేళా ఐక్యతకు ప్రతీక. ఈ పండుగ 140 కోట్ల దేశవాసుల నమ్మకానికి ఆలంబనగా నిలిచిందని ప్రధాని పేర్కొన్నారు.

**ఆశ్చర్యపోయిన ప్రపంచం**

గత 45 రోజులుగా ప్రతిరోజూ, దేశంలోని ప్రతి మూల నుండి లక్షలాది మంది సంగమతీరం వైపు ఎలా కదులుతున్నారో చూశాను. గంగా, యమున, సరస్వతి నదుల సంగమంలో స్నానం చేస్తున్నప్పుడు ప్రతి భక్తునిలోనూ ఉత్సాహం శక్తి, విశ్వాసం తొణికిసలాడింది. ప్రయాగ్‌రాజ్ లో జరిగిన ఈ మహా కుంభమేళా ఆధునిక యుగంలోని విధాన నిపుణులకు ఒక కొత్త అధ్యయన అంశంగా మారింది. యావత్ ప్రపంచంలో ఇంత పెద్ద ఉత్సవం ఎక్కడా జరగనే లేదు. దీనికి సమానమైన ఉదాహరణ మరొకటి లేదు. ఒకే నది ఒడ్డున, త్రివేణి సంగమం తీరంలో కోట్లాది మంది స్నానం చేయడాన్ని చూసి ప్రపంచం ఆశ్చర్యపోయింది. ఈ కోట్లాది మందికి అధికారిక ఆహ్వానం లేదు.. ముందస్తు సమాచారం కూడా లేదు. అయినా మహా కుంభమేళాకు తరలివచ్చారు. పవిత్ర సంగమంలో స్నానం చేసి గంగామాత ఆశీర్వాదాలు అందుకున్నారు. వీటికి సంబంధించిన దృశ్యాలను ఎప్పటికీ మరిచిపోలేను. సంతృప్తితో నిండిన ఆ భక్తుల ముఖాలే నిత్యం కనిపిస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు.

**కొత్త రికార్డులు**

మహా కుంభమేళాలో స్నానం చేసేందుకు ప్రయాగ్‌రాజ్‌కు తరలివస్తున్నవారి సంఖ్య కొత్త రికార్డులను సృష్టించింది. కుంభమేళా నుండి తిరిగి వెళ్లినవారు వారితో పాటు ఈ పుణ్య జలాలను తమ ప్రాంతాలకు తీసుకువెళ్లి, లక్షలాది మంది చేత కుంభస్నానం చేయించారు. ఇది గత కొన్ని దశాబ్దాలలో ఇంతకు ముందెన్నడూ జరగని ఉదంతం. ప్రయాగ్‌రాజ్‌కు ఊహించిన దానికంటే ఎక్కువ సంఖ్యలో భక్తులు చేరుకున్నారు. అధికారులు మునుపటి కుంభమేళా అనుభవాల ఆధారంగా నూతన ప్రణాళికను రూపొందించారు. అమెరికా జనాభాకు దాదాపు రెట్టింపు జనాభా ఈ ఐక్యతా కుంభమేళాలో పాల్గొని స్నానాలు చేశారు.

**దేశంలోని ప్రతీ భక్తుడూ భాగస్వామి**

ఈ మహా కుంభమేళా భారతదేశ జాతీయ చైతన్యాన్ని బలోపేతం చేసింది. 144 ఏళ్ల తర్వాత జరిగిన ఈ మహా కుంభమేళా భారతదేశ అభివృద్ధి ప్రయాణంలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలికింది. ఇది అభివృద్ధి చెందిన భారతదేశం అందించిన సందేశంగా నిలిచింది. దేశంలోని ప్రతి భక్తుడు ఈ మహా యాగంలో భాగస్వామి అయ్యాడు. భారతదేశం అందించిన ఈ మరపురాని దృశ్యం కోట్లాది మందిలో ఆధ్మాత్మికతను పెంపొందించింది. నాడు బాలుడి రూపంలో శ్రీకృష్ణుడు తన తల్లి యశోదకు తన నోటిలో విశ్వాన్ని చూపించాడు. అదేవిధంగా ఈ మహా కుంభ్ ప్రపంచానికి భారతీయులు అపార శక్తి రూపాన్ని చూపింది.

## తొంబర్రావుపేట పోరుమల్ల
## శివ కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్న చల్మెడ




**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి ఫిబ్రవరి 27:** మేడిపల్లి మండల తొంబర్రావుపేట పోరుమల్ల గ్రామాల్లో శివ పార్వతుల కళ్యాణ మహోత్సవంలో బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. వారి వెంట మాజీ జడ్పీ చైర్ పర్సన్ తుల ఉమ లక్ష్మారెడ్డి తిరుపతి రెడ్డి, గంగారెడ్డి, నర్సారెడ్డి, మండల అధ్యక్షుడు క్యాతం సత్తి రెడ్డి సీనియర్ నాయకులు అజిత్ రావు, రాజేశ్వర్ రెడ్డి, భూమా రెడ్డి, మకిలి దాసు, రవీందర్ రావు, కృష్ణ, మధు, సాయి యాదవ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## నేడు గాంధీభవన్ లో టి పిసిసి
## విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం



**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు ఫిబ్రవరి 27:** ఈ రోజు ఉదయం 11 గంటలకు హైదరాబాద్ లోని గాంధీభవన్ లో టి పిసిసి అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన టి పిసిసి విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం జరుగుతుందని టి పిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఎఐసిసి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి గా నూతనంగా నియమితులైన మీనాక్షి నటరాజన్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, ఎఐసిసి కార్యదర్శులు విష్ణు నాథ్, విశ్వనాథన్ లతో పాటు రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర జాతీయ రాజకీయాలు, కాంగ్రెస్ పార్టీ సంస్థాగత అంశాలపైనే చర్చ జరుగనున్నట్లు శేర్ నర్సారెడ్డి పేర్కొన్నారు.

## ఎడతెగని హిమపాతం..
## స్కూళ్లు, కాలేజీలు మూసివేత

**సిమ్లా:** హిమాచల్ ప్రదేశ్‌ను హిమపాతం ఇంకా వీడటం లేదు. లాహౌల్ స్పితి జిల్లాలో ఎడతెగని రీతిలో భారీగా మంచు కురుస్తోంది. మిగిలిన ప్రాంతాల్లో గత రెండు రోజుల నుంచి అడపాదడపా ఇదే పరిస్థితి ఏర్పడుతోంది. భారీగా మంచు పడుతున్న నేపథ్యంలో లాహౌల్ స్పితి జిల్లాలోని పాఠశాలలు, విద్యాసంస్థలను మూసివేయాలని రాష్ట్ర విద్యాశాఖ అదేశాలు జారీ చేసింది. గడచిన మూడు రోజులుగా లాహౌల్ స్పితిలో హిమపాతం కురుస్తోంది. నేడు (గురువారం) సిమ్లాలో తేలికపాటి వర్షం కుర్తుస్తోంది. మీడియాకు అందిన సమాచారం ప్రకారం మనాలి సమీపంలోని ధుండిలో కొండచరియలు విరిగిపడిన కారణంగా, లేహ్ మనాలి హైవేను మూసివేశారు. దీంతో మనాలిలోని సోలాంగ్ వ్యాలీని దాటి ముందుకు వెళ్లేందుకు వీలు లేకుండా పోయింది. అటల్ టన్నెల్ దక్షిణ, ఉత్తర పోర్టల్‌లలో రెండు అడుగుల ఎత్తున మంచు పేరుకుపోయింది. ఇటువంటి పరిస్థితిలో స్థానికులు తమ ఇళ్లలోనే ఉండాలని, బయటకు రావద్దని అధికారులు సూచించారు. ధర్మశాలలో భారీ వర్షం కారణంగా పోలీసు నియామక ప్రక్రియను మార్చి 9కి వాయిదా వేశారు. వాతావరణ శాఖ(%వీవ్వశీతీశ్రీశీస్త్రఱష్ఖ్రీ ఱవజ్ఖుతీఎవత్%) తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రోహ్తంగ్ పాస్ వద్ద దాదాపు రెండున్నర అడుగుల మేరకు మంచు కురిసింది. ఈ కారణంగా ఫిబ్రవరి 19 నుండి లాహౌల్ స్పితికి హెచ్‌ఆర్‌టీసీ బస్సు సర్వీసులను నిరవధికంగా నిలిపివేశారు. ఫిబ్రవరి 26- 28 మధ్య భారీ వర్షాలు/హిమపాతం సంభవించే అవకాశం ఉన్నందున హిమాచల్ ప్రదేశ్‌లో ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు.

## పాకిస్థాన్‌కు అంత సీన్ లేదు

జమ్మూకశ్మీర్ లో ప్రజాస్వామ్యం అణచివేతకు గురవుతోందంటూ పాకిస్థాన్ మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేసింది. ఈ మేరకు జెనీవాలో జరిగిన ఐక్యరాజ్యసమితి (ఐరాస) మానవ హక్కుల మండలి సమావేశంలో పాక్ ప్రతినిధి, ఆ దేశ మంత్రి అజం నజీర్ ఈ వ్యాఖ్యలు చేశారు. కశ్మీర్ లో మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతోందని ఆయన ఆరోపించారు. దీనిని తీవ్రంగా ఖండించిన భారత రాయబారి క్షితిజ్ త్యాగి.. ప్రజాస్వామ్యం విషయంలో భారత్ కు చెప్పేంత సీన్ పాక్ కు లేదని కొట్టిపారేశారు. అంతర్జాతీయ ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తూ నీతి వాక్యాలు వల్లించడం మానుకోవాలని హితవు పలికారు. పాక్ ప్రేరేపిత ఉగ్రవాద కార్యకలాపాల వల్ల దశాబ్దాలుగా దెబ్బతిన్న జమ్మూకశ్మీర్, లద్దాఖ్ లలో సాధారణ పరిస్థితులు తీసుకొచ్చేందుకు భారత ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని క్షితిజ్ త్యాగి చెప్పారు. ఆ రెండు కేంద్రపాలిత ప్రాంతాలు ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమేనని తేల్చిచెప్పారు. మానవ హక్కుల ఉల్లంఘనకు, మైనారిటీలపై వేధింపులకు పేరొందిన పాకిస్థాన్ ఈ విషయంలో ఉపన్యాసాలు ఇవ్వడం హాస్యాస్పదమని అన్నారు. భారత్ కే కాదు మరే దేశానికీ సలహాలు ఇచ్చే స్థాయి పాకిస్థాన్ కు లేదన్నారు. భారత్ పై అర్థంపర్థంలేని ఆరోపణలు చేయడం మానేసి తమ దేశంలో పరిస్థితిని చక్కదిద్దడంపై, ప్రజలకు సుపరిపాలన అందించడంపై దృష్టిపెట్టాలని త్యాగి హితవు పలికారు.

## అలాంటి వారిని ఉరితీయాలి..
## పూణే దారుణంపై డిప్యూటీ సీఎంలు
## ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్

**ముంబై:** మహారాష్ట్ర పూణేలోని ఓ పోలీస్ స్టేషన్‌కు కూత వేటు దూరంలో దారుణం జరిగింది. నిలిపి ఉన్న బస్సులో నిందితుడు.. యువతిపై దారుణానికి ఒడిగట్టాడు . ఈ దుర్ఘటనపై మహారాష్ట్ర అధికార శివసేన అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండే, ఎన్సీపీ అధినేత డిప్యూటీ సీఎం అజిత్ పవార్‌లు ఈ తరహా దారుణాలకు పాల్పడే నిందితుల్ని ఉరితీయాలనే అభిప్రాయం వ్యక్తం చేశారు. బస్సులో జరిగిన దుర్ఘటనపై మహారాష్ట్ర బీజేపీ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ తరుణంలో శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ వర్గానికి చెందిన పార్టీ నేతలు గురువారం స్వర్‌గేట్ పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన బాట పట్టారు. మహా ప్రభుత్వం మహిళల భద్రత కంటే ఉచితాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోందని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ తరుణంలో బస్సు దుర్ఘటనపై ఏక్‌నాథ్ షిండే స్పందించారు. పుణే ఘటన చాలా దురదృష్టకరం. నిందితులు ఎవరైనా ఉపేక్షించబోం. అలాంటి వారిని ఉరితీయాలి'అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అటు అజిత్ పవార్ సైతం దారుణంపై మీడియాతో మాట్లాడా రు. స్వర్గేట్ బస్ స్టేషన్‌లో జరిగిన అత్యాచార ఘటన అత్యంత దురదృష్టకరం, బాధాకరం, అవమానకరమైనది. నిందితుడు చేసిన నేరం క్షమించరానిది. ఇలాంటి నేరస్తులకు మరణశిక్ష తప్ప మరొకటి ఉండదు.

## స్వేచ్ఛగా ఓటు హక్కును
# వినియోగించుకున్న పట్టభద్రులు ఉపాధ్యాయులు






**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి ఫిబ్రవరి 27:** ఎల్లారెడ్డి పేట మండల కేంద్రం లోని ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ లో అధిక శాతం ఓట్లు పోలయ్యాయి. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థులకు ఓటు వేయడానికి మండలంలోని గ్రామాలకు చెందిన పట్టభద్రులు పోలింగ్ కేంద్రానికి వచ్చి స్వేచ్ఛగా వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎల్లారెడ్డి పేటకు చెందిన కార్తీక్ రెడ్డి మిత్రబృందం బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య హేమలత దంపతులు వారి కుమారుడు,జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి దంపతులు,స్థానిక ఐటిఐ ప్రిన్సిపాల్ మహేందర్ రెడ్డి దంపతులతో పాటు పలువురు బిఆర్ఎస్ కాంగ్రెస్ బిజెపి పార్టీలకు చెందిన పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ విశ్రాంత ఉపాధ్యాయులు, వర్కింగ్ ఉపాధ్యాయులు,జర్నలిస్టులు, అడ్వకేట్ లతో పాటు నూతనంగా ఓటును పొందిన పట్ట బద్రులు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఎల్లారెడ్డి పేట మండలంలోని 1441 మంది పట్టభద్రులు ఓటు హక్కు కలిగి వుండగా 956 మంది పట్ట భద్రులు తమ ఓటు హక్కును వినియోగించు కోగా 88 మంది ఉపాధ్యాయులు ఉపాధ్యాయ ఎం ఎల్ సి కి ఓటు హక్కు కలిగి వుంటే 77 మంది ఉపాధ్యాయులు తమ ఓటును నచ్చిన వారికి వేసి రాజ్యాంగం కల్పించిన ఓటు విలువను కాపాడారు.



# ఆజాద్ అడుగుజాడల్లో నడుద్దాం - రాచకొండ ఉదయ్

**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఫిబ్రవరి 27:** బ్రిటిష్ కాలంలో దోపిడి దౌర్జన్యాలు దేశ సంపదను దోచుకు పోవడం ప్రజల పౌర ప్రజాస్వామిక హక్కులను స్వేచ్ఛను కాలరాసే దుర్మార్గపు విధానాలకు వ్యతిరేకంగా భగత్ సింగ్ రాజగురు సుఖ్ దేవ్ లతో పాటు చంద్రశేఖర్ ఆజాద్ బ్రిటిష్ పరాయి పాలన అంతం కోసం ప్రజల విముక్తి కోసం పోరాడిన తీరు అద్భుతం అని ఆజాద్ అడుగుజాడల్లో యువత నడవాలని పీ డీ ఎస్ యూ నాయకుడు రాచకొండ ఉదయ్ అన్నారు.

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సాయి గూడెం గ్రామంలో గురువారం చంద్రశేఖర్ ఆజాద్ 94వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉదయ్ మాట్లాడుతూ దేశంలో అసమానతలు లేని సమాజం కోసం ఉద్యమిస్తూ స్వాతంత్రం అంటే ఏ విధమైన దోపిడీ లేని సమాజమని కేవలం పాలకులు మారితే దేశ ప్రజల జీవితాల్లో ఎలాంటి మార్పు రాదని మనిషిని వేరొక మనిషి దోచుకునే దోపిడీ సమాజం పోయి అందరూ సమానమనే వ్యవస్థ వస్తేనే స్వతంత్ర పోరాటానికి అర్థమని ఆ వైపున ఆజాద్ స్ఫూర్తితో ముందుకు సాగాలని యువతను కోరారు. దశాబ్దికాలంగా కేంద్రంలో అధికారంలో ఉన్న మనువాద ఫాసిస్టు ప్రజా రైతు కార్మిక విద్యార్థి యువత వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న ఆర్ఎస్ఎస్ బిజెపి మతోన్మాద మోడీ ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ యువత ఉద్యమించాలన్నారు. నూతన విద్యా విధానం పేరుతో మోడీ తీసుకొస్తున్న కొత్త పాలసీని వ్యతిరేకించాలని యువతకు ఉద్యోగ కల్పన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కొమ్మిడి గోపాల్ రెడ్డి జి మల్లేష్ శ్రీకాంత్ రెడ్డి నర్సింహారెడ్డి సంపత్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.




## కానిస్టేబుల్ ప్రసాద్ ను సన్మానించిన మిత్రులు





**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఫిబ్రవరి 27:** కలిసుంటే కలదు సుఖం అన్న నానుడిని నిజం చేస్తూ స్నేహం అన్న పదానికి ఉన్న విలువను పెంచేలా చిరకాల మిత్రుడైన కానిస్టేబుల్ బండారి ప్రసాద్ ముదిరాజ్ ను తోటి స్నేహితులు గురువారం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్ఎస్సి 2003-2004 బ్యాచ్ కి చెందిన ప్రసాద్ 2011లో కానిస్టేబుల్ ఉద్యోగం సాధించి తన వృత్తికి పరిపూర్ణంగా న్యాయం చేస్తూ ప్రస్తుతం ఆలేరు పోలీస్ స్టేషన్ లో సీనియర్ కానిస్టేబుల్ గా బాధ్యతలు నిర్వర్తిస్తూ సామాజిక కార్యక్రమాలు చేస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవటం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగా నాటి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ సంతోషం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మైదం భాస్కర్ కుంతావత్ కమలాకర్ జూకంటి సంపత్ గంగాధరి పరమేష్ పడకంటి చంద్రశేఖర్ కొండ పరమేష్ అంకిరెడ్డి క్రిష్ణ మొరిగాడి సిద్దులు గణగాని శివ తదితరులు పాల్గొన్నారు.

# స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ వితరణ

**ఆగస్తేశ్వర స్వామి జాతరలో పంపిణి చేసిన ఫౌండేషన్ సభ్యులు**



**షణ్ముఖ వెలుగు డోర్నకల్ ప్రతినిధి ఫిబ్రవరి 27:** మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని మరిపెడ మండలంలోని అబ్బాయి పాలెం గ్రామంలో ఏటా ఆనవాయితీగా జరిగే ఆగస్తేశ్వర గుట్ట పై జరిగే జాతరకు విచ్చేసిన భక్తుల దాహార్తి తీర్చేందుకు మరిపెడ స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ వితరణ కార్యక్రమం జరిగింది. వచ్చిన భక్తులు మజ్జిగ సేవించి తమ దాహార్తిని తీర్చుకొని తమ సంతోషాన్ని వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమం లో ఫౌండేషన్ సభ్యులు శివాలయం అర్చకులు పాకాల రఘురామ్, రేఖ రమేష్, ఉప్పల సతీష్, ఎడెల్లి శివ,గంధసిరి కృష్ణ, గుండగాని స్టాలిన్, కొక్కు సునీల్, గంధసిరి మహేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నీల వైష్ణవి జన్మదినం సందర్భంగా
# బొమ్మల గుడి శివాలయంలో అన్నదానం



**షణ్ముఖ వెలుగు జమ్మికుంట మండలం ప్రతినిధి ఫిబ్రవరి 27:** వీణ వంక కు చెందిన నీల నాగరాజు శ్రీలత ల పుత్రిక నీల వైష్ణవి 9 వ జన్మదినం సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో సుమారు 200 మందికి అన్నదానం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చన తో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైష్ణవి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని అన్నపూర్ణ సేవా సమితి వారు మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. అలాగే నీల నాగరాజు శ్రీలత దంపతులకు ఆలయ కమిటీ తరఫున ప్రత్యేకంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు కుటుంబ సభ్యులతో పాటు పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు



## మృతురాలి కి నివాళులర్పించిన ఎమ్మెల్యే మందుల సామేలు



**షణ్ముఖ వెలుగు ప్రతినిధి అడ్డ గూడూరు మండల ఫిబ్రవరి 27:** అడ్డ గూడూరు మండల పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన బాల్నె సోమక్క గురువారం మృతి చెందగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మందుల సామేలు సోమక్క మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇనాయా ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్టు సేవలు అభినందనీయం

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**




**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి ఫిబ్రవరి 27:** ఉప్పల్ నియోజకవర్గం ఇనాయ ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు, గురువారం మౌలాలి లోని కలర్ ఫంక్షన్ హాల్ లో పేద ముస్లిం వికలాంగులకు మరియు వితంతువులకు రంజాన్ మాసం సందర్భంగా బియ్యం పంపిణీ చేశారు, ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ పేద ముస్లిం ఇలాంటి కార్యక్రమాలు మునుముందు కొనసాగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు బద్రుద్దిన్ సయ్యద్ అభిబ్ సయ్యద్ అఫ్సర్ మాజిద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న బిఆర్ఎస్ నేతలు



**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి ఫిబ్రవరి 27:** ఎల్లారెడ్డి పేట మండలంలోని అల్మాస్ పూర్ గ్రామంలోని మల్లన్న గుట్ట మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం లో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, మాజీ జడ్పిటిసి చీటీ లక్ష్మణ్ రావు, ఎల్లారెడ్డి పేట సింగిల్ విండో ఛైర్మెన్ రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ పిల్లి రేణుక కిషన్ లు స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పలు పార్టీల నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి పేట వీర్నపల్లి పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ






**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి ఫిబ్రవరి 27:** ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇరు మండలాల్లో పట్టభద్రులు ఉదయం నుండే ఎల్లారెడ్డి పేట వీర్ణపల్లీ లలోని పోలింగ్ కేంద్రాలకు వెళ్లి తమ ఓటును వినియోగించుకున్నారు.

## కమలాపూర్ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన డీసీపీ-షేక్ సలీమా



**షణ్ముఖ వెలుగు కమలా పూర్ మండల ప్రతినిధి ఫిబ్రవరి 27:** హనుమకొండ జిల్లా కమలా పూర్ మండల కేంద్రంలోని జరుగుతున్న మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో చేసిన ఏర్పాట్లను పరిశీలించి, ఓటింగ్ సరళిని సీఐ హరికృష్ణ, ఇంచార్జి తహసిల్దార్ శోభారాణి ని అడిగి తెలుసుకున్నారు. ఓటు వేసేందుకు వచ్చిన పట్టభద్రులు కు ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి



**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి 27:** మహా శివరాత్రి సందర్భంగా నిజాంపేట్ రాజీవ్ గృహకల్ప శ్రీశ్రీశ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయం మరియు శ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో వెలసిన శివలింగానికి ఆలయ కమిటీ వాసుల ఆహ్వాన మేరకు ప్రత్యేక పూజలు నిర్వహించి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని స్వామి వారిని కోరి అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రీతని శ్రీను, ఎన్ ఎం సి అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ జీవన్ రెడ్డి, అంజాద్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల జాతర మహెూత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్








**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి ఫిబ్రవరి 27:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మేడిపల్లి మండలం తొంబర్రావుపేట గ్రామంలో పార్వతీ పరమేశ్వరుల కల్యాణ మహెూత్సవం,పొరుమల్ల గ్రామంలో ఓంకారేశ్వర స్వామి,శివాలయంలో జాతర,మేడిపల్లి మండల కేంద్రంలో ఓంకారేశ్వర స్వామి కళ్యాణం లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ కు ఆలయ అర్చకులు కమిటి సభ్యులు ఘన స్వాగతం పలికారు స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు

## అడంబరంగా మహాశివరాత్రి ఉత్సవాలు

శ్రీ బోలె నాథ్ కర్వాల దేవస్థానం లో శివ సంకిర్తన

దీపాల కాంతులతో విరాజిల్లిన అలయాలు

రాత్రిపూట జాగరణ భజన సంకీర్తనలు చేసిన భక్తులు

శివలింగం లకు పంచామృత అభిషేకాలు

ఆలయాల్లో అన్నప్రసాద వితరణ





**షణ్ముఖ వెలుగు ఇబ్రహీం పట్నం మండలం ప్రతినిధి ఫిబ్రవరి 27:** హరినామ స్మరణ తో ఆలయాలు మారు మోగాయి.హిందువులు ఆరాధ్యంగా పూజించే పరమశివునికి ఉపవాసాలు జాగరణ లతో భజన సంకీర్తనలు చేస్తూ అతి ప్రధానమైన పూజ మహాశివరాత్రి పర్వదినం శివరాత్రి పర్వదిన ఉత్సవాలు జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని గోదూర్, తిమ్మాపూర్, యామాపూర్, వేముల కుర్తి, బర్దిపూర్, మూల రాంపూర్, ఎర్దండి,కోమటి కొండాపూర్, కేశాపూర్,కోజన్ కొత్తూరు, వర్షకొండ, డబ్బ, అమ్మక్క పెట్, ఇబ్రహీం పట్నం గ్రామాల్లోని శివాలయాలు శివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తుల తాకిడితో కిక్కిరిశాయి ఆలయ కమిటి లు భక్తుల దర్శనం కోసం అన్ని ఏర్పాట్లు చేయగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు రాత్రి 12 గంటల వరకు జాగరణ చేసి ఉపవాస దీక్షను ఆచరించారు గురువారం ఆయా గ్రామాల్లోని శివాలయాల వద్ద అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. బర్దిపూర్ గ్రామంలో శ్రీ బోలేనాథ్ కర్వాల్ ఆలయం లో అతి పెద్ద శివలింగం శివపార్వతుల సమూహం తో కూడిన పెద్దపెద్ద ప్రతిమలకు అలంకరణ చేసి మహాశివరాత్రి ఏర్పాట్లలో భాగంగా ఆలయంలో చక్కటి పూల అలంకరణ చలువ పందిళ్ళు విద్యుత్ కాంతుల ఏర్పాటు చేశారు. ఆలయంలో భక్తుల సౌకర్యం కోసం కరీంనగర్ కు చెందిన హనీ ఆర్కెస్ట్రా బృందం చే శివపార్వతుల నాటక ప్రదర్శన భక్తి సంకీర్తనలు, చంటి మోహన్ యోగి ట్రస్ట్ అధినేత మోహన్ యోగి భక్తులకు ప్రవచనాలు చేసి జాగారం కార్యక్రమం అనంతరం భారీ శివలింగానికి వెయ్యి లీటర్ల పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి పంచ హారతి నక్షత్ర హారతి ఇచ్చి ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, ఆయా గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రెయిలీ భవన్ లో ఓల్డ్ ఎన్జీవో డే

# ప్రపంచ స్వచ్ఛంద సేవా సంస్థల దినోత్సవం



**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి 27:** సూరారం కాలనీలోని స్థానిక బ్రెయిలీ భవన్ లో ఓల్డ్ ఎన్జీవో డే ప్రపంచ స్వచ్ఛంద సేవా సంస్థల దినోత్సవం ఘనంగా నిర్వహించారు .వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ డిజేబుల్ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అనేక స్వచ్ఛంద సంస్థలు పాల్గొనగా ఈ సమావేశాన్ని వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ డిజేబుల్ సంస్థ అధ్యక్షులు అంజయ్య నిర్వహించగా ఉపాధ్యాయులు హనుమంతరావు అధ్యక్షత వహించారు .ఈ కార్యక్రమంలో పర్యావరణాన్ని కాపాడాలని ప్లాస్టిక్ ప్లాస్టిక్ ను నిర్మూలిస్తూ పర్యావరణాన్ని కాపాడాలని కోలా రవీందర్ భారత వికాస పరిషత్ నుంచి సందేశం అందించారు విప్లవ జ్యోతి అల్లూరి ఫౌండేషన్ నుంచి తాతాజీ పాల్గొని వారు చేస్తున్న సేవా కార్యక్రమాల్ని వివరించారు ఆర్గనైజేషన్ నుంచి జాతీయస్థాయిలో రాష్ట్రస్థాయిలో ప్రభుత్వం అందిస్తున్న అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు చేర్చే బాధ్యతను తీసుకున్నట్లుగా సుమతి తెలియజేశారు. తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ నుండి మీడియేటర్ గా వ్యవహరిస్తున్న ఎల్ మాణిక్య రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని అలానే తెలంగాణ స్టేట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అండ్ టీచర్స్ అసోసియేషన్ కు స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ గా ఆయన బాధ్యతలు నిర్వహిస్తూ అలాంటి వ్యక్తులు ఎవరైనా సహాయ సహకారాలు కావాలంటే అందిస్తామన్నారు నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ బ్లైండ్ తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్ గౌడ్ ఈ సమావేశంలో ప్రసంగిస్తూ ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి అని అన్నారు స్థానికంగా ఉన్న మనం ఫౌండేషన్ నుంచి శ్యామ్ మాట్లాడుతూ ప్రజల్లో అనేక విషయాల పట్ల అవగాహన కలిగించాలని ముఖ్యంగా ఆడ పిల్లలకు రక్షణ కల్పించాలని ఈ విషయంలో పాఠశాలల దగ్గర కాలేజీల దగ్గర మనం గస్తీ నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ తరపున సరిత సత్యం పాల్గొని ప్రసంగించారు ముఖ్యఅతిథిగా రిటైర్డ్ గెజిటెడ్ హెడ్మాస్టర్ ముతోజు వెంకటేశ్వర్లు పాల్గొని స్ఫూర్తివంతమైన ప్రసంగాన్ని చేశారు స్వచ్ఛంద సంస్థల వల్లనే అనేక సమస్యలు పరిష్కరించబడ్డాయని ప్రజలకు సహాయ సహకారాలు లభించాయి అని ఆయన పేర్కొన్నారు. సమావేశం చివరిగా ఇటీవలే పదవి విరమణ చెందిన వెంకటేశ్వర్లు గారికి వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ డిజేబుల్డ్ సంస్థ తరపున సన్మానం చేశారు ఆ తర్వాత ప్రతి స్వచ్ఛంద సంస్థ నుంచి ఒక ప్రతినిధిని ఎంపిక చేసి వారికి సన్మానం చేసి స్వచ్ఛంద సంస్థల్లో మానవత్వాన్ని చాటుతున్న వివిధ పలుకుతూ ఈ సమావేశం విజయవంతంగా ముగించారు

## పెళ్లిరోజు సందర్భంగా

# బొమ్మల గుడి శివాలయంలో అన్నదానం





పంతాటి రవీందర్ తిరుమల దంపతులు

**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి ఫిబ్రవరి 27:** జమ్మికుంట పట్టణానికి చెందిన సీనియర్ రిపోర్టర్ పంతాటి రవీందర్ తిరుమల దంపతులకు పెళ్లిరోజు సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో బొమ్మల గుడిలో అన్నపూర్ణ సేవాసమితి ఆధ్వర్యంలో ప్రతినిత్యం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తుండగా వీరి పెళ్లి రోజు సందర్భంగా సుమారు 200 మందికి నిరుపేదలకు అన్నార్తుల కు అన్నదానం, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చనతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని అన్నపూర్ణ సేవా సమితి వారు మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. పంతాటి రవీందర్ తిరుమల దంపతులకు ఆలయ కమిటీ తరఫున ప్రత్యేకంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు యాంసాని సురేష్ పాకాల రవీందర్ రెడ్డి అయితే రమేష్ మురళి శ్రీనివాస్ పంతాటి అరవింద్ చాకినపల్లి తిరుపతి ఏ బి సి రమేష్ ఎండి కాజా ఖాన్ సతీష్ నీల నాగరాజు కుటుంబ సభ్యులతో పాటు పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల విజయం ఖాయం

– బీజేపీ సీనియర్ నేత డాక్టర్ చిట్నేని రఘు

– మెట్ పల్లిలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు హక్కు వినియోగించుకున్న డాక్టర్ రఘు

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 27:** 2025 పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ బీజేపీ అభ్యర్థులు ఇద్దరూ విజయం సాధించడం ఖాయమని బీజేపీ సీనియర్ నేత డాక్టర్ చిట్నేని రఘు అన్నారు. గురువారం పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో జరిగిన పోలింగ్ లో మెట్ పల్లి పట్టణంలోని డీఎస్పీ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రానికి వెళ్లి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ తరపున పట్టభద్రుల ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి కొమురయ్య పోటీలో ఉన్నారని వారిద్దరి గెలుపు కోసం తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు పట్టభద్రుల ఓటర్ల ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించి కేంద్రంలో భారతీయ జనతా పార్టీ చేస్తున్న అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలు వివరించారని పేర్కొన్నారు. తమ పార్టీకి పట్టభద్రుల ఓటర్ల నుంచి మంచి స్పందన లభించిందని గుర్తు చేశారు. విద్యావంతులు విజ్ఞతతో ఆలోచించి ఓటు వేశారని తెలిపారు. తమ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, కొమురయ్య లు అత్యధిక మెజార్టీ తో గెలుస్తున్నారని ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు, ప్రజలకు అందిస్తున్న పాలనను గమనిస్తున్న యువత బీజేపీ వైపే మొగ్గు చూపుతున్నారని అన్నారు. భవిష్యత్తులో భారతీయ జనతా పార్టీ మరింత బలోపేతం కానుందని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ఖచ్చితంగా అధికారంలోకి వస్తుందని, డబుల్ ఇంజన్ సర్కారును తాము ఏర్పాటు చేయబోతున్నామని వివరించారు. కాగా ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలు తమ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఓటర్లందరూ తమకు కేటాయించిన పోలింగ్ స్టేషన్ కు వెళ్లి ఓటు హక్కు వినియోగించుకున్నారని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు పూర్తి చేసినందుకు గాను ఇటు పోలీసు అధికారులకు, అటు



పోలింగ్ అధికారులకు, పట్టపద్రులకు భారతీయ జనతా పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఆయన వెంట కోరుట్ల నియోజకవర్గానికి చెందిన భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, రఘన్న యువసేన అభిమానులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ఓటుహక్కు వినియోగం కోసం తప్పని నిరీక్షణ....!



ఓటుహక్కు వినియోగించుకున్న పట్టభద్రులు,ఉపాధ్యాయులు

మండలం 611 పట్టభద్రులు, ఉపాధ్యాయులు 21

**షణ్ముఖ వెలుగు ఇబ్రహీం పట్నం ప్రతినిధి ఫిబ్రవరి 27:** ఉమ్మడి కరీంనగర్, మెదక్, నిజామాబాద్, అదిలాబాద్ పట్టభద్రులు,ఉపాధ్యాయుల ఎన్నికలు గురువారం ప్రశాంతంగా జరిగాయి. ఈ సందర్భంగా ఇబ్రహీం పట్నం మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం లో పట్టభద్రులు ఉపాధ్యాయులు తమ ఓటు హక్కు వినియెగించుకోవటం కోసం నిరీక్షించక తప్పలేదు. గంటల పాటు లైన్ లో వేచి చుసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు సాయంత్రం ఆరు గంటల వరకు పోలింగ్ జరుగగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సెక్టోరియల్ అధికారి తహసిల్దార్ ప్రసాద్ పరిశీలించారు. ఉత్సాహంగా పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు